weather report
28 Hyderabad

బంగారం ధర 10grms
₹ 70,800
వెండి ధర 1 kg
98,000

సెన్సెక్స్
-105.79 80,004.06
నిఫ్టి
-27.40 24,194.50

గుడ్ల ధరలు
డజన్ 70.2
చికెన్
1kg 210.00

# మూసీలోకి విషం





## కెమికల్, ఫార్మా కంపెనీల వ్యర్థాలు మూసీలోకి డంపింగ్..

- వాటర్ ట్యాంకర్ల ముసుగులో మూసీలో కెమికల్ వ్యర్థాల డిస్పోజ్
- ఇసుక వ్యాపారం, లారీల పార్కింగ్ మాటున మూసీలో వ్యర్థాల డంప్
- బాల్‌నగర్, షాద్‌నగర్, కొత్తూరు ప్రాంతాల్లోని కంపెనీల నుంచి రసాయన వ్యర్థాలు
- లంగర్ హౌజ్‌లోని బాపూ ఘాట్ వద్ద రెండు ట్యాంకర్లను పట్టుకున్న స్థానికులు..

>>> 2


# శ్రీతేజ్ నన్ను వాడుకున్నాడు



- పెళ్లి పేరుతో తనను మోసం చేశాడంటూ కారంచేడుకు చెందిన ఓ మహిళ ఫిర్యాదు
- శారీరకంగా వాడుకోవడంతో పాటు తన నుంచి రూ.20 లక్షలు తీసుకున్నాడని ఆరోపణ
- గతంలోనూ ఏడేళ్ల కుమారుడు ఉన్న మరో మహిళ కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

>>> 2

27.11.2024, బుధవారం
తొలివెలుగు
తెలంగాణ గొంతుక



# నగ్న పూజల కలకలం

- హాస్టల్‌లో పదవతరగతి విద్యార్థిని ట్రాప్ చేసిన వంటమనిషి
- పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని గర్ల్స్ హాస్టల్‌లో ఘటన

>>> 2

# గురుకులాల్లో మృత్యుఘోష..





## పేద విద్యార్థుల పాలిట మృత్యుకుహరాలుగా గురుకులాలు

## విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన ఆశ్రమ పాఠశాలల్లో నిర్లక్ష్య పోకడలు

- ప్రభుత్వాలు మారినా మారని గురుకుల పాఠశాలల తీరు
- కలుషిత ఆహారం, అనారోగ్యం, మానసిక ఒత్తిడితో బలవన్మరణాలు
- రాష్ట్రవ్యాప్తంగా 38 గురుకులాల్లో కల్తీఆహారంతో 886 మందికి అస్వస్థత
- గడచిన ఏడాది కాలంలో 48 మంది విద్యార్థుల మృతి
- మానసిక ఒత్తిడితో 23 మంది, అనుమానస్పదంగా 8మంది మృతి
- ఫుడ్ పాయిజన్‌తో గాలిలో కలిసిన నలుగురి ప్రాణాలు



>>> 2

# గురుకులాల్లో మృత్యుఘోష..

- పేద విద్యార్థుల పాలిట మృత్యుకుహరాలుగా గురుకులాలు
- విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన ఆశ్రమ పాఠశాలల్లో నిర్లక్ష్య పోకడలు
- ప్రభుత్వాలు మారినా మారని గురుకుల పాఠశాలల తీరు
- కలుషిత ఆహారం, అనారోగ్యం, మానసిక ఒత్తిడితో బలవన్మరణాలు
- రాష్ట్రవ్యాప్తంగా 38 గురుకులాల్లో కల్తీఆహారంతో 886 మందికి అస్వస్థత
- గడచిన ఏడాది కాలంలో 48 మంది విద్యార్థుల మృతి
- మానసిక ఒత్తిడితో 23 మంది, అనుమానస్పదంగా 8మంది మృతి
- ఫుడ్ పాయిజన్‌తో గాలిలో కలిసిన నలుగురి ప్రాణాలు



**తొలివెలుగు, హైదరాబాద్**

ఉన్నత చదువులు చదివి కన్నవారికి, కనిపెంచిన ఊరుకు పేరు తీసుకురావాలని హాస్టల్లల్లో ఉంటూ చదువుకుంటున్న పేద విద్యార్థులకు గురుకులాలు మృత్యుకుహరాలుగా మారుతున్నాయి. ఆహారం విషతుల్యమై కొందరు, అనారోగ్యంతో ఇంకొందరు, ఆత్మహత్యలు చేసుకుని మరికొందరు విద్యార్థులు మరణిస్తున్నారు. పిల్లల మరణాలు తల్లిదండ్రులకు తీరని కడుపు కోత మిగుల్చుతున్నాయి. గడచిన ఏడాది కాలంలో ఏకంగా 48 మంది గురుకుల విద్యార్థులు మృతి చెందడం విషాదకరం. కలుషిత ఆహారం, అనారోగ్యాలు, మానసిక ఒత్తిడి, పాము కాట్లు ఇలా చెప్పుకుంటూపోతే కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలన్నట్లు పేద విద్యార్థులకు ఉన్నతులుగా తీర్చి దిద్దాల్సిన గురుకులాలు వారి పాలిట శాపంగా పరిణమిస్తున్నాయి. ఒకసారి ఒక సంఘటన జరిగినప్పుడు దాని నుంచి గుణపాఠం నేర్చుకుని పరిష్కారాల్ని కనుగొనాల్సిన అధికారులు మళ్లీ మళ్లీ అదే దోరణితో వ్యవహరించడం వారిలోని పట్టింపులేని తనాన్ని వేలెత్తి చూపిస్తున్నది.

ప్రభుత్వాలు మారిన ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల విషయంలో మాత్రం అధికారుల నిర్లక్ష్యం ఏ మాత్రం వీడడం లేదు. గురుకులాల్లో ఎక్కడ చూసినా నిర్లక్ష్యం తాండవిస్తున్నది. ఏడాదిగా హాస్టళ్లలో అనుమానస్పద మరణాలు, బలవన్మరణాలు, అనారోగ్యం, కలుషిత ఆహారం తిని చనిపోవడం వంటి ఘటనలు పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నాయి. హస్టల్లల్లో జరగుతున్న మృత్యఘోషను నివారించాల్సిన ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా విచారణ కమిటీలు ఏర్పాటు చేయడం, వార్డెన్‌ను, ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయడంతో సరిపెడుతున్నారు. సమస్యకు మూల కారణాలు కనుక్కొని శాశ్వత పరిష్కారం చూపడంపై దృష్టి సారించడం లేదు. దీంతో అదే నిర్లక్ష్యం మళ్లీ మళ్లీ కొనసాగుతున్నది.గడచిన ఏడాది కాలంగా రాష్ట్రవ్యాప్తంగా 38 గురుకులాల్లో కలుషితాహార ఘటనల్లో 886 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికాగా నలుగురు చనిపోయారు. ఈ నెల 3న వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తినడంతో పలువురు విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారు. వీరిలో విద్యార్థిని శైలజ(16) పరిస్థితి విషమంగా మారడంతో.. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తూ వచ్చారు. నిమ్స్‌లో చికిత్స పొందుతూ సోమవారం ప్రాణాలు విడిచింది. కాగా విద్యార్థి మృతి రాజకీయ రంగు పులుముకొంది. ఈ విషయమై బీఆర్ఎస్ నేతలు స్పందిస్తూ శైలజ మృతి ప్రభుత్వం చేసిన హత్య అని ఆరోపించారు. ఇది రేవంత్ రెడ్డి సర్కార్ నిర్లక్ష్యం అని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ కారణాలతో 886 మంది విద్యార్థులు అస్వస్థకు గురికాగా వారిలో 48 మంది మృత్యవాత పడ్డారు. వారిలో 13 మంది అనారోగ్యంతో చనిపోయారు. 23 మంది మానసిక ఒత్తిడితో ఆత్మహత్యలకు పాల్పడ్డారు. 8మంది అనుమానస్పదంగా మృతి చెందగా, నలుగురు కేవలం ఫుడ్ పాయిజన్‌తో మరణించారు.

ఆర్థిక ఇబ్బందులు, పేదరికం వెరసి అనేకమంది తమ పిల్లలను ఉన్నతంగా చూడాలన్న లక్ష్యంతో ప్రభుత్వ ఆశ్రమపాఠశాలల్లో చేర్పిస్తున్నారు. అయితే ప్రభుత్వ ధనాన్ని జీతాలుగా తీసుకుంటున్న అధికారులు మాత్రం పట్టంపులేని తనంతో విద్యార్థుల జీవితాల్లో చీకట్లు నింపుతున్నారు. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో ఎక్కడ చూసినా నిర్లక్ష్యం తాండవిస్తున్నది. ఏడాదిగా హాస్టళ్లలో అనుమానస్పద మరణాలు, బలవన్మరణాలు, అనారోగ్యం, కలుషిత ఆహారం తిని చనిపోవడం వంటి ఘటనలు పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నాయి. దీంతో ఎంతో భవిష్యత్తు ఉన్న భావితరాలు వికసించకుండానే వసివాడిపోతున్నాయి.గురుకులాల్లో ఆహార కల్తీకి నాసిరకం సరుకులే కారణమని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలపై అధికారుల చూసిచూడని తనం, కుమ్మక్కు వ్యవహారాల వల్ల కాంట్రాక్టర్లు నాణ్యతలేని సరుకులను సరఫరా చేస్తున్నారని చెబుతున్నారు. నిలువ ఉంచి, పురుగులు పడిన బియ్యం, పప్పులు, కుళ్లిన కూరగాయలు, కీటకాలు, ఈగలు, బొద్దింకలు పడిన ఆహారపదార్థాలను ఆశ్రమ విద్యార్థులకు వడ్డిస్తున్నారు. ఆది తిన్న వారు అస్వస్థతకు గురవుతున్నారు. పురుగులు పడిన ఆహారం తినకుండా పలువురు విద్యార్థులు పస్తులుండి అనారోగ్యానికి గురవుతున్నారు. ఒక్కో గురుకులంలో రోజుల తరబడి ఇదే దోరణి కొనసాగుతున్న పట్టించుకునేవారె కరువయ్యారు. ఫలితం వందలాది విద్యార్థులకు ప్రాణ సంకటంగా పరిణమిస్తున్నది.

ఇక మారిన సిలబస్‌తో పాటు ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులకు చదువు ఒంటపట్టగా మానసిక ఒత్తిగికి గురవుతున్నారు. మరునాడు ఎక్కడ ఉపాధ్యాయుల చేత శిక్ష అనుభవించాల్సి వస్తుందోననే భయంతో విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడడం కూడా తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. గురుకులాలు ఆలస్యంగా ప్రారంభమవడం, సిలబస్ పూర్తి కాకపోవడం, ఉపాధ్యాయుల కొరత, అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా విద్యార్థుల పై ఒత్తిడి ఎక్కువ అవుతున్నందున ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఉపాధ్యాయులు వివరిస్తున్నారు. మానసిక ఒత్తిడి కారణాంగా ఈ ఏడాది 23 మంది ఆత్మహత్యలకు పాల్పడడం జీర్ణించుకోలేని విషయం. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. మనకేం పోతుందిలే అనే దోరణితో వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలకు ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించకపోతే భవిష్యత్తులో మరిన్ని మరణాలు తప్పకపోవచ్చని పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైన జోక్యం చేసుకుని పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుతున్నారు.

ఈ ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు రేవంత్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బదుల్లో అధ్వాన భోజనం పెట్టి.. పేద విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ ఆటలాడుతోందని హరీశ్‌రావు విమర్శించారు.వంద మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగి, పది రోజులు కూడా గడవలేదని. మళ్లీ మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఎలా జరిగిందని ప్రశ్నించారు. ఈ మేరకు ట్విట్టర్(ఎక్స్)లో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

మాగనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రధానోపాధ్యాయుడు మురళీధర్‌రెడ్డి, ఇన్‌చార్జిగా ఉన్న బాబుల్‌రెడ్డిని సస్పెండ్ చేశారు. అలాగే వంట ఏజెన్సీలను రద్దు చేశారు. మరోసారి భోజనంలో పురుగులు రావడంతో డీఈవో అబ్దుల్ గనీని సస్పెండ్ చేస్తూ ముఖ్యమంత్రి కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్డీవో రాంచందర్, ఫుడ్ ఇన్స్‌ఫెక్టర్‌లకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. పాఠశాలలోని వంట గది, స్టోర్ రూమును, వంటకు వినియోగించే బియ్యాన్ని నిత్యావసర సరకులను పరిశీలించారు. జరిగిన సంఘటన గురించి విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో, వంట ఏజెన్సీలతో మాట్లాడి ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ఇకపై ప్రతి రోజు మధ్యాహ్న భోజనాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పరిశీలించి రుచి చూశాకే విద్యార్థులకు వడ్డించాలని ఆదేశించారు. అనంతరం అదనపు కలెక్టర్ బెల్‌శాలం కూడా పాఠశాలను పరిశీలించారు.

### మరోసారి అదే నిర్లక్ష్యం

ఒకవైపు కలుషిత ఆహారంతో విద్యార్థులు మృత్యువాత పడుతున్నప్పటికీ అధికారులు మాత్రం నిర్లక్ష్యం వీడడం లేదు. తాజాగా నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజనం వికటించి దాదాపు 25 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత కొందరు విద్యార్థులు వాంతులు చేసుకోగా మరికొంతమంది కడుపునొప్పి, తలనొప్పితో బాధపడ్డారు. ఉపాధ్యాయులు వెంటనే వారిని మక్తల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. కాగా.. గతంలో నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి దాదాపు 100 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.

# నగ్న పూజల కలకలం



**తొలివెలుగు, హైదరాబాద్**

పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని బాలికల వసతి గృహంలో దారుణం వెలుగులోకి వచ్చింది. హాస్టల్‌లో నగ్న పూజలు కలకలం రేపాయి. నగ్న పూజలు చేస్తే కనక వర్షం కురుస్తుందని హాస్టల్ వంట మనిషి, మరో వ్యక్తి పదో తరగతి చదువుతున్న బాలికను ట్రాప్ చేసేందుకు ప్రయత్నించారు. దీంతో బయపడిపోయిన బాలిక హాస్టల్ నుంచి తప్పించుకొని తల్లిదండ్రులకు విషయం చెప్పింది. బాలిక తల్లి చెప్పిన వివవరాల ప్రకారం.. జిల్లాలోని ఓ గ్రామానికి చెందిన బాలిక మంథని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో ఉంటూ పదో తరగతి చదువుతోంది. ఈ క్రమంలో హాస్టల్ వంట మనిషి బాలికను ట్రాప్ చేసింది. పది రోజుల క్రితం బాలికను తన పర్సనల్ రూంకు పిలిపించుకుంది. మీ పిన్ని వచ్చారని నమ్మించి బాలికను తన గదికి తీసుకెళ్లింది. అనంతరం గది తలుపులు మూసేసింది. తాను చెప్పినట్లు వింటే కనక వర్షం కురుస్తుందని.. మీ తల్లిదండ్రులు పేదరికం నుంచి బయటపడతారని మాయ మాటలు చెప్పింది. ఇంతలోనే ఓ వ్యక్తికి ఫోన్ చేసి గదికి రప్పించింది. అక్కడకు వచ్చిన వ్యక్తి బాలికను చూసి తాను చెప్పినట్లు చేస్తే కావాల్సినంత డబ్బొస్తుందని చెప్పాడు. శరీరంపై నూలు పోగు లేకుండా నగ్న పూజలు చేస్తే.. అమ్మవారు కనికరించి కనకవర్షం కురుస్తుందని చెప్పాడు. బాలికతో మట్లాడుతూనే ఓ వ్యక్తికి వీడియో కాల్ చేసి.. ఆమెను చూపించాడు. తల నుంచి పాదాల వరకు బాలికను వీడియో కాల్‌లో చూపించాడు. ఆ తర్వాత కాల్ కట్ చేసి బాలికను ట్రాప్ చేసే ప్రయత్నం చేశాడు.

మరో రోజు పూజ ఉంటుందని.. ఆ రోజు పూజ పూర్తి కాగానే కనకవర్షం కురిసి మీ తల్లిదండ్రుల కష్టాలు తొలిగిపోతాయని చెప్పాడు. అనంతరం బాలికను అక్కడి నుంచి పంపించారు. వారు చెప్పిన మాటలకు బయపడిపోయిన బాలిక.. హాస్టల్ నుంచి తప్పించుకొని మంథనిలో తమకు తెలిసిన బంధువుల ఇంటికి వెళ్లింది. అక్కడ నాలుగు రోజులు తలదాచుకున్న తర్వాత.. జరిగిన విషయాన్ని వారికి చెప్పింది. బంధువులు తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వగా.. మంథని చేరుకొని హాస్టల్ వంట మనిషిని నిలదీశారు. పోలీసులకు సమాచారం ఇవ్వగా.. అక్కడకు చేరుకున్న పోలీసులు వంట మనిషిని అదుపులోకి తీసుకున్నారు. నగ్న పూజలు చేస్తానన్న వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ప్రభుత్వ బాలికల హాస్టల్‌లో ఈ ఘటన చోటు చేసుకోవటంతో గంతలో ఇటువంటి జరిగాయా అన్న కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఖాకీల స్పాదందా

**తొలివెలుగు, హైదరాబాద్ :**

నగరంలో పలుచోట్ల స్పా సెంటర్ల ముసుగులో జరుగుతున్న అనైతిక దందాలో పోలీసుల భాగస్వామ్యం ఉన్నట్లు తెలుస్తోంది. తెర ముందు తమ అనుచరులను ఉంచి..పలువురు కానిస్టేబుళ్లు, హోంగార్డులు తెరవెనుక స్పా సెంటర్లు నడుపుతున్నారు. ఈ దందా లాభసాటిగా ఉండటం, అతితక్కువ సమయంలో లక్షల్లో సంపాదన వస్తుండడంతో జోరుగా కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఈ విషయం బయటకు పొక్కడం, ఉన్నతాధికారులకు చేరడంతో చర్యలు తీసుకొనేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. కొద్దిరోజుల క్రితం మాదాపూర్ జోన్ పరిధిలో పోలీసులు స్పా సెంటర్‌పై దాడులు చేయగా, అక్కడ అనైతిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తించారు. అనంతరం తెరవెనుక ఉన్న అసలైన నిర్వాహకుడు ఎవరని ఆరా తీయగా.. హోంగార్డు అని తెలిసింది. దాంతో సదరు పోలీసులు విషయాన్ని ఉన్నతాధికారులకు చెప్పినట్లు సమాచారం. సీరియస్‌గా భావించిన సైబరాబాద్ పోలీస్ ఉన్నతాధికారులు హోంగార్డుపై చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం.ఇటీవల హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో స్పా సెంటర్లపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. నిర్వాహకులను అదుపులోకి తీసుకొని విచారించగా.. ఓ ఇద్దరు కానిస్టేబుళ్లతో ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. ఆ ఇద్దరు కానిస్టేబుళ్లు తెరవెనుక స్పా సెంటర్లకు మద్దతు ఇస్తున్నట్లు తేలింది. విషయం తెలుసుకున్న డీసీపీ.. సదరు కానిస్టేబుళ్లపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు తెలిసింది. కొంతమంది కానిస్టేబుళ్లు స్పా సెంటర్లు నడుపుతున్న మహిళా నిర్వాహకులతో పరిచయాలు పెంచుకొని స్పాలలో ఎంజాయ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. నిర్వాహకులతో పరిచయం పెరిగి, సాన్నిహిత్యం ఏర్పడిన తర్వాత వారితో చెట్టపట్టాల్ వేసుకొని తిరుగుతున్నట్లు సైబరాబాద్ కమిషనరేట్ లో గుసగుసలు వినిపిస్తున్నాయి. నిర్వాహకులతో కుమ్మక్కవుతూ తెరవెనుక స్పాలను నడిపిస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

గతంలో బాలానగర్ జోన్‌లో పనిచేసిన హోంగార్డు.. పోలీస్‌స్టేషన్ పరిధిలో తన అనుచరులను ముందుపెట్టి స్పా సెంటర్ నడుపుతున్నట్లు తేలింది. దీంతో అతడిని మేడ్చల్ జోన్‌లోని ఓ పోలీస్ స్టేషన్‌కు మార్చారు. అక్కడ కూడా పద్ధతి మారకపోవడంతో కమిషనరేట్‌కు అటాచ్ చేసినట్లు సమాచారం. మాదాపూర్ జోన్ పరిధిలో ఒక ఫ్లవర్ పేరుతో స్పా సెంటర్ నడుపుతున్న నిర్వాహకులు ఏకంగా వాట్సాప్ కాల్స్ చేస్తూ కస్టమర్లను ఆకర్శిస్తున్నట్లు సమాచారం. వాట్సాప్‌లోనే అమ్మాయిల ఫొటోలు, వీడియోలు పంపుతూ.. మసాజ్‌తోపాటు అన్నిరకాల వసతులు ఉన్నాయంటూ బాహటంగానే చెప్తున్నట్లు తెలిసింది. దీనివెనుక కూడా కొంతమంది ఖాకీల ప్రమేయం ఉందన్న ప్రచారం సాగుతోంది.

# మూసీలోకి విషం

**తొలివెలుగు, హైదరాబాద్**

మూసీ పునర్జీవం పేరుతో ప్రభుత్వం ఒకవైపు మూసీని సుందరీకరించేందుకు ప్రభుత్వం ఒకవైపు ప్రయత్నిస్తుండగా, మరోవైపు ప్యాక్టరీల నుంచి వెలువడే కాలుష్య వ్యర్థాలను మూసీలో కలుపుతూ మూసీని విషతుల్యం చేస్తున్నారు కొంతమంది ప్యాక్టీరీల యజమానులు. తాజగా అత్తాపూర్ బాపు ఘాట్ బ్రిడ్జి వద్ద కెమికల్ వ్యర్థాలను మూసీనదిలో కలుపుతున్న ట్యాంకర్లను స్థానికులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. తాండూర్, పటాన్ చెరు, షాద్ నగర్ సహా వివిధ ప్రాంతాలకు చెందిన కెమికల్ ఫ్యాక్టరీల నుంచి వ్యర్థాలను తీసుకువచ్చి ఈ ప్రాంతంలో డంప్ చేస్తుండగా స్థానికులు అడ్డుకున్నారు. మూసీ వెంబడి ఖాళీ స్థలాన్ని కబ్జా చేసిన కొంతమంది వ్యక్తులు.. అక్కడ ఇసుక వ్యాపారం, లారీల పార్కింగ్ పెట్టారు. వాటి మాటున ఎవ్వరికీ అనుమానం రాకుండా నదిలో వ్యర్థాలు కలుపుతున్నారు. లంగర్ హౌజ్‌లోని బాపూ ఘాట్ దగ్గర అర్ధరాత్రి రెండు ట్యాంకర్లను స్థానికులు పట్టుకుని.. పోలీసులకు అప్పగించారు. వాటర్ ట్యాంకర్ల ముసుగులో కెమికల్ వ్యర్థాలను మూసీలో డిస్పోజ్ చేస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బాల్ నగర్, షాద్ నగర్, కొత్తూరు ప్రాంతాల్లో ఉన్న కంపెనీల నుంచి ఈ వ్యర్థాలు వచ్చినట్లుగా గుర్తించారు. ఈ వ్యవహారం కొన్నేళ్లుగా నడుస్తున్నట్లు సమాచారం. కబ్జా చేసిన స్థలం నుంచి మూసీలోకి ఏకంగా పైప్ లైన్ ఏర్పాటు చేసి మరీ వ్యర్థాలు డంప్ చేస్తున్నారు. ఆ పైప్ లైన్ ద్వారా ప్రతిరోజు కనీసం 8 నుంచి 10 భారీ ట్యాంకర్ల వ్యర్థాలను నదిలోకి వదులుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో మూసీ కలుషితం కావడంతోపాటు, దుర్గంధం వెదజల్లుతోందని వారు మండిపడుతున్నారు. వివిధ రకాల వ్యాధులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ఏళ్లుగా ఇదే తంతు సాగుతోందని చెబుతున్నారు. లారీలు రావడం గమనించిన స్థానికులు పట్టుకునే ప్రయత్నం చేయగా.. నాలుగు లారీలతో డ్రైవర్లు పారిపోయారు. కంపెనీ నుంచి కెమికల్ ట్యాంకర్ బయల్దేరిన తర్వాత.. ప్రతీ పాయింట్ వద్ద డ్రైవర్లు మారుతున్నారు. అత్తాపూర్ దగ్గర ట్యాంకర్ ను రిసీవ్ చేసుకుంటున్న మరో డ్రైవర్, కంపెనీల ఏజెంట్లు.. డ్రైవర్లకు కూడా తెలియకుండా అక్రమ డంపింగ్ చేస్తున్నారు. స్థానిక ఇసుక రిచ్ నిర్వహకుడితో కలిసి తతంగం కొనసాగిస్తున్నారు. కెమికల్ ట్యాంకర్లు రాగానే అడ్డుగా ఇసుక, కంకర లారీలను పెడుతున్న వ్యక్తులు.. వెనక వైపు మ్యాన్ హోల్ ద్వారా కెమికల్ డంపింగ్ చేస్తున్నారు. రాత్రి కూడా అలాగే వచ్చిన ట్యాంకర్లను స్థానికులు పట్టుకునే ప్రయత్నం చేయగా ఓ ట్యాంకర్ డ్రైవర్ తప్పించుకోగా.. మరో ట్యాంకర్ డ్రైవర్ ను పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. కెమికల్ వ్యర్థాలు ఖాళీ చేస్తున్న లారీని మాత్రం పట్టుకోగలికారు. భారీ ట్యాంకర్ కావడంతో ట్రిప్పునకు రూ.25 వేలు చెల్లిస్తున్నట్లు డ్రైవర్ చెబుతున్నాడు. పొల్యూషన్ బోర్డ్ అధికారులతో కమ్మక్కై గత ఆరేడు సంవత్సరాలుగా ఈ దందా నడుస్తోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాగా, ఒక్కో ట్యాంకర్‌లో 20 వేల లీటర్ల వ్యర్థాలు పడతాయని, అలాంటివి రోజుకు 10 ట్యాంకర్లు వస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.రాజేంద్రనగర్ సీఐ మాట్లాడుతూ.. తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో బాపు ఘాట్ వద్ద మూసీలోకి కెమికల్ వ్యర్థాలు కలిపే సమయంలో పట్టుకున్నారు. సమాచారం అందగానే ఘటనాస్థలికి చేరుకుని ట్యాంకర్‌ను సీజ్ చేశాం.. పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు సమాచారం ఇచ్చాం.. ట్యాంకర్ షాద్ నగర్ పారిశ్రామిక వాడ నుండి వచ్చినట్లు తేలింది.. ట్యాంకర్ లో కెమికల్ వ్యర్థాలను కలుపుతోంది ఎవరు అన్ని అంశాలపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. మరో రెండు లారీలు పరార్ అయ్యాయి.. వాటిని కూడా పట్టుకుంటాం.. మూసీ నదిలోకి కెమికల్ వ్యర్థాలు వదలడానికి ప్రత్యేకంగా మ్యాన్ హోల్ కూడా ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. మ్యాన్ హోల్ ఏర్పాటు చేసిన వ్యక్తిపై.. సహకరిస్తున్న ఇసుక రిచ్ వ్యక్తులపై కూడా కేసు నమోదు చేస్తామని రాజేంద్రనగర్ సీఐ క్యాస్ట్రో వెల్లడించారు.



# డ్రగ్స్ తయారు చేస్తున్న ముఠా గుట్టు రట్టు చేసిన పోలీసులు

**తొలివెలుగు, హైదరాబాద్**

తెలంగాణలో భారీ ఎత్తున డ్రగ్స్ తయారు చేస్తున్న ముఠా గుట్టును రట్టు చేసినట్లు భువనగిరి డీసీపీ రాజేశ్ చంద్ర వెల్లడించారు. మంగళవారం భువనగిరిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తెలంగాణ నార్కొటిక్ బ్యూరో, రాచకొండ పోలీసుల జాయింట్ ఆపరేషన్‌తో 120 కిలోల నిషేధిత ఎఫెడ్రిన్ మెఫెడ్రోన్ సింథటిక్ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామన్నారు. దీని విలువ రూ. 24 కోట్లు ఉంటుందని చెప్పారు.

ఈ కేసును సంబంధించి నేతి కృష్ణారెడ్డి, ఫైజాన్ అహ్మద్ (ముంబై)తోపాటు డ్రైవర్ చెపురి సునీల్‌ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అలాగే రెండు హ్యుందాయ్, వర్ణ కార్లతోపాటు నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. అయితే వాసుదేవచారి, భాను ప్రసాద్, సల్మాన్ షేక్ డోల (ముంబై), సత్యనారాయణ (కెమిస్ట్) తదితరులు పరారీలో ఉన్నారన్నారు. వారి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన గాలింపు చేపట్టినట్లు చెప్పారు.

పోలీసులు తనిఖీల్లో భాగంగా సోమవారం గూడూరు టోల్ ప్లాజా వద్ద నిషేధిత ఎఫెడ్రిన్ మత్తు పదార్థాలను భారీ ఎత్తున స్వాధీనం చేసుకున్నారు. వీటిని తరలిస్తున్న వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. ఆ క్రమంలో శ్రీయాదాద్రి ఫార్మాస్యూటికల్ కంపెనీలో ఈ డ్రగ్స్ తయారు చేసినట్లు వారు తెలిపారు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి శ్రీయాదాద్రి ఫార్మాస్యూటికల్ కంపెనీలో భారీ పోలీసు బలగాల మధ్య సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 120 కేజీల మత్తు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట మండలం రామోజీ పేట్ శివారులో యాదాద్రి లైఫ్ సైన్స్ కెమికల్ పరిశ్రమను మూసి వేశారు. అయితే దానిని కేంద్రంగా చేసుకుని.. డ్రగ్స్ పెద్ద ఎత్తున తయారు చేస్తున్నట్లు పోలీసుల సోదాల్లో గుర్తించారు.




# శ్రీతేజ్ నన్ను వాడుకున్నాడు

- సినీ నటుడు శ్రీతేజ్‌పై కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు
- పెళ్లి పేరుతో తనను మోసం చేశాడంటూ కారంచేడుకు చెందిన ఓ మహిళ ఫిర్యాదు
- శారీరకంగా వాడుకోవడంతో పాటు తన నుంచి రూ.20 లక్షలు తీసుకున్నాడని ఆరోపణ
- గతంలోనూ ఏడేళ్ల కుమారుడు ఉన్న ఓ మహిళ కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

తొలివెలుగు, హైదరాబాద్

సినీ నటుడు శ్రీతేజ్‌పై కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పెళ్లి పేరుతో తనను మోసం చేశాడంటూ కారంచేడుకు చెందిన ఓ మహిళ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో గచ్చిబౌలి పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ కింద కేసు నమోదు చేసుకుని కూకట్‌పల్లి స్టేషన్‌కు ఫార్వర్డ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కారం చేడుకు చెందిన ఓ 35 ఏళ్ల మహిళ మొయినాబాద్‌లో నివాసం ఉంటున్నారు. కొన్నేళ్ల నుంచి నటుడు శ్రీతేజ్‌కు ఆమెకు పరిచయం ఉండడంతో అది వివాహేతర సంబంధానికి దారితీసింది. తనను శారీరకంగా వాడుకోవడంతో పాటు తన నుంచి రూ.20 లక్షలు తీసుకుని ఇవ్వడం లేదని, తన పిల్లలను సైతం ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బాధితురాలు ఫిర్యాదు చేశారు.గతంలోనూ ఏడేళ్ల కుమారుడు ఉన్న ఓ మహిళ తనను మోసం చేశాడని, భర్తతో విడాకులు తీసుకున్న అనంతరం పెళ్లి చేసుకుంటానని నమ్మబలికాడని నటుడు శ్రీతేజ్‌పై కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆమెకు 2014లో శ్రీతేజ్ సోషల్ మీడియా ద్వారా పరిచయమయ్యాడని, తన పిల్లలను జాగ్రత్తగా చూసుకుంటానని నమ్మించి మోసం చేశాడని ఫిర్యాదు చేశారు. మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శ్రీతేజ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా ఇవాళ కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో శ్రీతేజ్‌పై నమోదైన కేసు రెండో కేసు కావడం గమనార్హం. ఇప్పటి వరకు శ్రీతేజ్‌పై ఒక కేసు మాత్రమే ఉండగా, ఇప్పుడు రెండో కేసు కూడా నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.సినీ నటుడు శ్రీతేజ్ లక్ష్మీస్ ఎన్టీఆర్, వంగవీటి, మంగళవారం, పుష్ప ది రైజ్, ధమాకా తదితర సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. 9 అవర్స్, బహిష్కరణ, పరంపర వంటి సిరీస్‌ల్లో నటించి మెప్పించాడు. ప్రస్తుతం అతను అల్లు అర్జున్ కథానాయకుడిగా నటిస్తున్న 'పుష్ప ది రూల్'లో కూడా కీలక ప్రాతలో నటిస్తున్నాడు.



# కిడ్నీలో రాళ్లు ఉంటే ఈ ఆహారాలు ముట్టుకోకూడదు

మనం తీసుకునే అనారోగ్యకరమైన ఆహారం కూడా కిడ్నీలో రాళ్ల సమస్యకు దారి తీస్తుంది. దీని వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడటంతో పాటు పరిమాణం కూడా పెరుగుతుంది. ఈ రోజుల్లో కిడ్నీ స్టోన్స్ అనేది ఒక సాధారణ సమస్యగా మారింది. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందరినీ ప్రభావితం చేస్తుంది. కిడ్నీ మన శరీరంలో రక్తాన్ని ఫిల్టర్ చేసే ముఖ్యమైన భాగం. సరైన జీవనశైలి, ఆహారం కారణంగా కిడ్నీ పనితీరు చెదిరిపోతుంది. ఎక్కువ కాలం ఆహారం సరిగ్గా తీసుకోకపోతే కిడ్నీలో రాళ్లు ఏర్పడతాయి. దీని వల్ల చాలాసార్లు కడుపులో, నడుములో విపరీతమైన నొప్పిని అనుభవించాల్సి వస్తుంది. దీని కోసం ప్రతిరోజూ తగినంత నీరు తాగాలి.

**కిడ్నీ స్టోన్స్‌తో బాధపడేవారు..**

మూత్రపిండాల్లో రాళ్లతో బాధపడుతున్న రోగులు కొన్ని ఆహారాలకు దూరంగా ఉండాలి. విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడతాయి. కాబట్టి వాటిని నిర్దిష్ట పరిమాణంలో తీసుకోవాలి. కిడ్నీ స్టోన్ ఉన్నవారు సోయాబీన్స్, సపోటా, కందులు, ముడి బియ్యం, వంకాయ గింజలు, టమాటా ఎక్కువగా తినకూడదు. ఇవన్నీ రాళ్ల సమస్యను పెంచుతాయి. కెఫిన్ ఎక్కువగా తీసుకోవడం వల్ల తరచుగా మూత్రవిసర్జన వస్తుంది. దీని వల్ల శరీరంలో డీహైడ్రేషన్ ఏర్పడి శరీరంలో నీటిశాతం తగ్గితే కిడ్నీలో రాళ్లు ఏర్పడే అవకాశాలు పెరుగుతాయి.

కిడ్నీ స్టోన్స్‌తో బాధపడేవారు బీట్‌రూట్, క్యారెట్, బంగాళాదుంప, బచ్చలికూర వంటి కూరగాయలను తినకూడదు. ఎందుకంటే వాటిలో అధిక మొత్తంలో ఆక్సలేట్ ఉంటుంది. ఇది కిడ్నీ స్టోన్ సమస్యను ప్రోత్సహిస్తుంది. ఆక్సలేట్ కాల్షియం పేరుకుపోతుంది. మూత్రం సజావుగా వెళ్ళనివ్వదు.కిడ్నీ సమస్యతో బాధపడేవారు నాన్ వెజ్‌కు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిలో అధిక మొత్తంలో ప్రోటీన్, కాల్షియం ఉంటుంది. ఇది మూత్రపిండాలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహారం యూరిక్ యాసిడ్ స్థాయిని పెంచుతుంది. మూత్రపిండాల్లో రాళ్ల పరిమాణాన్ని పెంచుతుంది. అటువంటి రోగులు ముఖ్యంగా రెడ్ మీట్ వినియోగానికి దూరంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు.

సోడియం అధికంగా ఉన్న ఆహారాన్ని తినడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు, అదనపు కాల్షియం మూత్రం ద్వారా వెళ్ళే ప్రమాదాన్ని పెంచుతుందని హెచ్చరిస్తున్నారు. జంక్ ఫుడ్, ప్రాసెస్ చేసిన ఆహారాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిలో ఎక్కువ మొత్తంలో ఉప్పు, నూనె ఉంటుంది.

## రోజూ గుడ్డు తింటే వృద్ధాప్యంలోనూ మతిమరుపు ఉండదు

గుడ్లు తినడం వల్ల పిల్లల్లో జ్ఞాపకశక్తి పెరుగుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. పిల్లలు రోజూ ఒక గుడ్డు తినడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే గుడ్లలో చాలా పోషకాలు ఉంటాయి.ముఖ్యంగా కోడిగుడ్లలో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది. ఇది కండరాలను బలోపేతం చేయడానికి, రిపేర్ చేయడానికి అవసరం. వృద్ధాప్యంలో కూడా జ్ఞాపకశక్తి దృఢంగా ఉండాలంటే గుడ్లు తినాలని తాజా పరిశోధనలో వెల్లడైంది.వయసు పెరిగే కొద్దీ జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో గుడ్లు ప్రయోజనకరంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. గుడ్లు అధిక మొత్తంలో ఆహార కొలెస్ట్రాల్‌ను కలిగి ఉంటాయిపెద్దలలో మెదడు పనితీరులో మార్పులపై గుడ్డు వినియోగం ప్రభావం పడుతుందని నిపుణులు అంటున్నారు. గుడ్లలో అనేక రకాల పోషకాలు ఉన్నాయి. కానీ జ్ఞాపకశక్తిని పెంచడానికి ఇందులోని కోలిన్ బాగా పనిచేస్తుందంటున్నారు. కోలిన్ జ్ఞాపకశక్తిని పెంపొందించుకోవడానికి ఉపయోగపడుతుంది. మెదడు పనితీరు, జ్ఞాపకశక్తి, కణాల మధ్య కమ్యూనికేషన్‌ను మెరుగుపరుస్తుంది. గుడ్లలో విటమిన్లు B6, B12, ఫోలిక్ యాసిడ్ ఉంటాయి. ఇవి మెదడు కుంచించుకుపోకుండా, జ్ఞాపకశక్తిని పెంచడంలో సహాయపడతాయని నిపుణులు అంటున్నారు.





# ప్రమాణం చేసి మరీ అబద్ధాలు చెబుతారా?

- 16 మంది క్షేత్రస్థాయి ఇంజినీర్లను విచారించిన కాళేశ్వరం కమిషన్
- వారు దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా వారిని ప్రశ్నించిన కమిషన్
- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన డీఈ, ఏఈఈల విచారణ
- అఫిడవిట్‌లో ఒక సమాచారం, విచారణలో మరొక సమాచారం ఇవ్వడంపై ఆగ్రహం

తొలివెలుగు, హైదరాబాద్

సుందిళ్ల బ్యారేజీలోని 2ఏ బ్లాకును డిజైన్ లేకుండానే నిర్మాణం ప్రారంభించినట్లు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు ఇంజనీర్లు తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ముందు మంగళవారం 16 మంది క్షేత్రస్థాయి ఇంజినీర్లు విచారణకు హాజరయ్యారు. గతంలో వారు దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా కమిషన్ వారిని ప్రశ్నించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన డీఈ, ఏఈఈలను జస్టిస్ పీసీ ఘోష్ విచారించారు.పనులు, డిజైన్లు, నాణ్యతకు సంబంధించిన అంశాలపై ప్రశ్నించారు. రెండో బ్లాక్‌ను పరిగణలోకి తీసుకొని సుందిళ్ల బ్యారేజీని 2ఏ బ్లాకు నిర్మాణాన్ని డిజైన్ లేకుండానే ప్రారంభించినట్లు ఇంజనీర్లు తెలిపారు. అప్పటి చీఫ్ ఇంజినీర్ ఆదేశాల మేరకు పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. డిజైన్లు లేకుండా పనులు ఎలా చేపడతారని జస్టిస్ పీసీ ఘోష్ అడగ్గా కొందరు ఇంజినీర్ల సమాధానాలపై అసంతృప్తి వ్యక్తం చేసిన కమిషన్ తప్పుదోవ పట్టించవద్దని స్పష్టం చేసింది. అఫిడవిట్ లో ఒక సమాచారం, విచారణలో మరొక సమాచారం ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ విచారణలో ప్రమాణం చేసి అబద్ధం ఎలా చెబుతారని మండిపడ్డారు. అలా చేస్తే చర్యలు ఎదుర్కోవాల్సిన వస్తుందని హెచ్చరించారు. పనులకు సంబంధించిన ప్లేస్మెంట్ రిజిస్టర్లు, మెజర్మెంట్ బుక్స్‌పై ఇంజినీర్ల సంతకాలు తీసుకొన్న కమిషన్ వాటిని స్వాధీనం చేసుకుంది. బుధవారం మరో 18మంది ఇంజినీర్లను కమిషన్ విచారణ చేయనుంది.గత నెల జరిగిన విచారణలో కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ బ్యారేజీ పునాది ర్యాఫ్ట్ కింద ఇసుక కదలడంతోనే నష్టం జరిగి ఉంటుందని నీటిపారుదలశాఖ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ఓ అండ్ ఎమ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ బి. నాగేంద్రరావు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు జస్టిస్ పీసీ ఘెష్ కమిషన్ ముందు ఈఎన్సీ నాగేందర్‌రావు, సీఈ అజయ్ కుమార్, ఇంజనీర్ ఓంకార్ సింగ్ హాజరయ్యారు. ఆనకట్టల నాణ్యత, నిర్వహణ, డ్యాం సేఫ్టీ నిబంధనల అమలు గురించి జస్టిస్ పీసీ ఘోష్ వారిని విచారించారు.



# మధుమేహం ఉన్నవారికి ఈ అల్సర్లు తప్పవు

మధుమేహంతో బాధపడేవారికి ఒకదాని తర్వాత ఒకటిగా సమస్యలు ఉంటాయి. వాటిలో చక్కెర స్థాయి పరిమితికి మించి ఉన్నప్పుడు కనిపించే డయాబెటిక్ ఫుట్ అల్సర్ ఒకటి. మధుమేహం అనేది ఒక వ్యక్తికి జీవితంలో ఏ దశలోనైనా వచ్చే ఆరోగ్య సమస్య. పరిమితికి మించి ఉన్నప్పుడు నరాలు దెబ్బతినడం. శరీరంలో రక్త ప్రసరణ భిన్నంగా ఉంటుంది. ఇది పాదాలపై అల్సర్లకు కారణమవుతుంది. భారతదేశ జనాభాలో 11.4శాతం మందికి డయాబెటిక్ ఫుట్ అల్సర్‌తో సహా మధుమేహం ఉంటుంది. పాడి

**చర్మం ఇన్ఫెక్షన్‌కు దారి..**

మధుమేహ వ్యాధిని సక్రమంగా నిర్వహించడంతోపాటు పాదాలకు క్రమం తప్పకుండా జాగ్రత్తలు తీసుకుంటేనే పాదాల అల్సర్ సమస్యకు పరిష్కారం లభిస్తుందని వైద్యులు చెబుతున్నారు. పాదాలపై పుండ్లు , చర్మపు కోతలు, పొక్కులు వంటివి ఉంటే వాటిని తరచూ గమనించాలని అంటున్నారు. అంతేకాకుండా బొటనవేళ్ల కీళ్లలో ఫంగల్ ఇన్ఫెక్షన్ ఉంటే జాగ్రత్తలు తీసుకోవాలి.

రోజూ మాయిశ్చరైజ్ చేయడం వల్ల బ్రేక్‌అవుట్‌లను నివారించవచ్చు. ఎందుకంటే పొడి చర్మం ఇన్ఫెక్షన్‌కు దారి తీస్తుంది.

సువాసన లేని మాయిశ్చరైజర్ ఉపయోగించండి. అంటే గ్లిజరిన్ వాడవచ్చు. దీన్ని వేళ్ల మధ్య వర్తించవద్దు. ఎందుకంటే ఫంగస్ పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని నిపుణులు అంటున్నారు. గోళ్ళను చాలా లోతుగా కత్తిరించకుండా మధ్యలో మాత్రమే కత్తిరించాలి. బ్లేడ్లు, పదునైన వస్తువులను ఉపయోగించవద్దు. వీలైనంత వరకు చెప్పులు లేకుండా ఇంటి చుట్టూ తిరగడం మానుకోండి. ఇంట్లో కూడా వీలైతే బూట్లు ధరించాలి. పాదాలకు సరిగ్గా సరిపోని బూట్లు లేదా సాక్స్ ధరించవద్దు. దీనివల్ల అల్సర్లు ఏర్పడతాయి. తక్కువ హీల్స్, లేస్ అప్‌లు లేదా బకిల్ ఫాస్టెనింగ్‌లతో బూట్లు ధరించడం వల్ల జారడం, గాయాలు అవుతాయని హెచ్చరిస్తున్నారు.



# ఊహించని రేంజ్‌లో ఐపీఎల్ బిజినెస్

**మూడు రెట్లు పెరిగిన పెట్టుబడి!**

ఐపీఎల్ బిజినెస్ ఊహించని రేంజ్‌లో పెరిగిపోతుంది. 2008లో ప్రారంభించబడిన IPL వేలంలో ఫ్రాంచైజీలు రూ.300 కోట్లు ఖర్చుపెట్టి ఆటగాళ్లను కొనుగోలు చేశాయి. అయితే ఈసారి 2025 వేలం కోసం ఫ్రాంచైజీలు ఏకంగా రూ.639.15 కోట్లను ఆటగాళ్ల కోసం వెచ్చించాయి.గతంతో పోలిస్తే.. బిజినెస్ ఊహించని రేంజ్‌లో పెరిగిపోయింది. అంటి పెట్టుకున్న ప్లేయర్ల ఖర్చుతో పోలిస్తే ఇది మూడు రెట్లు పెరిగింది. దీని బట్టి చూస్తే ఐపీఎల్ టోర్నమెంట్‌పై ఎంతలా బిజినెస్ జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు.

2024 ఐపీఎల్ వేలంలో రికార్డు ధరకు కోల్‌కతా నైట్‌రైడర్స్ మిచెల్ స్టార్క్‌ను రూ.24.75 కోట్లకు కొనుగోలు చేసింది. అలాగే ఆస్ట్రేలియా ఆటగాడు పాట్ కమిన్స్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ. 20.50 కోట్ల ధరకు కొనుగోలు చేసింది. అప్పట్లో ఇదే అతి పెద్ద సంచలనంగా మారింది. అమ్మో ఒక ప్లేయర్‌కు రూ.24 కోట్లా? అని అంతా ముక్కున వేలేసుకున్నారు. అయితే ఇప్పుడు దానికి రెట్టింపు కావడంతో అంతా అవాక్కవుతున్నారు. ఐపీఎల్ 2025 వేలంలో రిషబ్ పంత్, శ్రేయస్ అయ్యర్ గత రికార్డులను బ్రేక్ చేశారు. రిషబ్ పంత్‌ను లక్‌నవూ రూ.27 కోట్లకు, శ్రేయస్ అయ్యర్‌ను పంజాబ్ రూ.26.75 కోట్లకు, వెంకటేష్ అయ్యర్‌ను కోల్ కతా రూ.23.75 కోట్లకు దక్కించుకున్నాయి.

ముఖ్యంగా స్టార్ ఆటగాళ్ల టీమ్ లపై ప్రముఖ కంపెనీలు ఫోకస్ పెట్టాయి. ఇందు కోసం వేల కోట్లు ఖర్చు చేసి జెర్సీపై తమ లోగో ఉండేందుకు ఫ్రాంచైజీలతో భారీ డీల్ కుదుర్చుకుంటున్నాయి.

# భవిష్యత్తులో యుద్ధాలన్నీ డ్రోన్లతోనే

**ఎలాన్ మస్క్**

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన ట్రంప్ డోజ్ సంయుక్త సారథులుగా ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్, వివేక్ రామస్వామి లను నియమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అమెరికా ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించేందుకు మస్క్ పలు సూచనలు ఇచ్చారు.

ఆధునిక ఫైటర్ జెట్ ల కంటే డ్రోన్ ల వల్లే ఎక్కువ మేలు జరుగుతుందని పేర్కొన్నారు.భవిష్యత్తు యుద్ధాలు డ్రోన్‌లతోనే జరుగుతాయన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. డ్రోన్ ల వినియోగ కాలంలో మానవ సహిత ఫైటర్ జెట్ లను వాడటం లేదు.ఎందుకంటే అవి పైలట్ లను చంపేస్తున్నాయి. అయినా ఇంకా కొంతమంది ఎఫ్ 35వంటిమనుషులు నడిపే యుద్ధ విమానాలను తయారు చేస్తున్నారు. అయితే ఆ డిజైన్ లు నేటి అవసరాలకు అనుగుణంగా లేవు అని మస్క్ రాసుకొచ్చారు.




ఎఫ్ 35 ఫైటర్ జెట్ లు ప్రపంచంలోనే అత్యంత అధునాతన యుద్ధ విమానాలు. దీనిలో అధునాతన ఫీచర్లు, రాడార్ గుర్తించకుండా ఉండే వ్యవస్థలు కూడా ఉన్నాయి. అయితే ఈ ఫైటర్ జెట్ పలు సాంకేతిక సమస్యలను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా కంప్యూటర్ ప్రోగ్రామ్ ల రూపకల్పనలో దాని నిర్వహణ ఖర్చులు వంటి విషయాల్లో విమర్శలు ఎదుర్కొంటుంది.

ఈ క్రమంలోనే మస్క్ ఎఫ్ 35 ఫైటర్ జెట్ లను వ్యతిరేకిస్తూ పోస్టు పెట్టడం గమనార్హం.

**ట్రంప్ సంచలన నిర్ణయం.. ఆ దేశాలకు బిగ్ షాక్**

ట్రంప్ వివిధ దేశాల నుంచి దిగుపతి అయ్యే వస్తుల సుంకాలపై కీలక నిర్ణయం తీసుకోనున్నారు. మెక్సికో, కెనడా దేశాల నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 25 శాతం సుంకం విధించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన ట్రూత్ సోషల్ మీడియా వేదిక ద్వారా ఓ పోస్ట్ చేశారు. చట్టవిరుద్ధమైన మాదక ద్రవ్యాల సరఫరా, వలసలకు వ్యతిరేకంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ''జనవరి 20న నా మొదటి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో ఒకటిగా మెక్సికో, కెనడా నుంచి అమెరికాకు వచ్చేటటువంటి అన్ని ఉత్పత్తులపై 25 శాతం సుంకం విధించేందుకు అవసరమైన డాక్యుమెంట్స్‌పై సంతకం చేస్తానని'' చెప్పారు. దీంతోపాటు చైనా వస్తువులపై కూడా 10 శాతం సుంకం విధించాలని నిర్ణయం తీసుకున్నట్లు మరో పోస్ట్‌లో రాసుకొచ్చారు. ట్రంప్ ఆర్థిక అజెండాలో సుంకాలు కీలకంగా ఉన్నాయి. తాను అధ్యక్షుడిగా అయ్యాక వివిధ దేశాల నుంచి వచ్చే వస్తువులపై దిగుమతి సుంకాలు విధిస్తానని చాలాసార్లు చెప్పిన సందర్భాలు ఉన్నాయి. ఇందులో భాగంగానే తాజాగా ఆయన నిర్ణయం తీసుకోవడం గమనార్హం. మరోవైపు ఈ సుంకాలు దేశ వృద్ధిని దెబ్బతీస్తాయని, అలాగే ద్రవ్యోల్బణాన్ని కూడా పెంచుతాయని పలువురు ఆర్థకవేత్తలు హెచ్చరికలు చేస్తున్నారు. అయితే కెనడా నుంచి అమెరికాకు వెళ్లే వస్తువులపై 25 శాతం సుంకాలు విధించడాన్ని కెనడా నేత జిగ్మిత్ సింగ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని ఆయన వ్యతిరేకించారు. సుంకాలు పెంచినట్లు ఉన్న వార్తను ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడో నేతృత్వంలోని లిబరల్ ప్రభుత్వం దేశం కోసం నిలబడాలని, సుంకాల పెంపునకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

# ట్రంప్ సంచలన నిర్ణయం.. ఆ దేశాలకు బిగ్ షాక్



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలిచిన సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది జనవరి 20న ఆయన అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. అయితే ట్రంప్ వివిధ దేశాల నుంచి దిగుపతి అయ్యే వస్తుల సుంకాలపై కీలక నిర్ణయం తీసుకోనున్నారు. మెక్సికో, కెనడా దేశాల నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 25 శాతం సుంకం విధించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన ట్రూత్ సోషల్ మీడియా వేదిక ద్వారా ఓ పోస్ట్ చేశారు.

చట్టవిరుద్ధమైన మాదక ద్రవ్యాల సరఫరా, వలసలకు వ్యతిరేకంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. "జనవరి 20న నా మొదటి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో ఒకటిగా మెక్సికో, కెనడా నుంచి అమెరికాకు వచ్చేటటువంటి అన్ని ఉత్పత్తులపై 25 శాతం సుంకం విధించేందుకు అవసరమైన డాక్యుమెంట్స్‌పై సంతకం చేస్తానని" చెప్పారు. దీంతోపాటు చైనా వస్తువులపై కూడా 10 శాతం సుంకం విధించాలని నిర్ణయం తీసుకున్నట్లు మరో పోస్ట్‌లో రాసుకొచ్చారు. ట్రంప్ ఆర్థిక అజెండాలో సుంకాలు కీలకంగా ఉన్నాయి. తాను అధ్యక్షుడిగా అయ్యాక వివిధ దేశాల నుంచి వచ్చే వస్తువులపై దిగుమతి సుంకాలు విధిస్తానని చాలాసార్లు చెప్పిన సందర్భాలు ఉన్నాయి. ఇందులో భాగంగానే తాజాగా ఆయన నిర్ణయం తీసుకోవడం గమనార్హం. మరోవైపు ఈ సుంకాలు దేశ వృద్ధిని దెబ్బతీస్తాయని, అలాగే ద్రవ్యోల్బణాన్ని కూడా పెంచుతాయని పలువురు ఆర్థకవేత్తలు హెచ్చరికలు చేస్తున్నారు. అయితే కెనడా నుంచి అమెరికాకు వెళ్లే వస్తువులపై 25 శాతం సుంకాలు విధించడాన్ని కెనడా నేత జిగ్మిత్ సింగ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని ఆయన వ్యతిరేకించారు. సుంకాలు పెంచినట్లు ఉన్న వార్తను ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడో నేతృత్వంలోని లిబరల్ ప్రభుత్వం దేశం కోసం నిలబడాలని, సుంకాల పెంపునకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

# సీఎం రేసు నుంచి తప్పుకున్న షిండే !

**సంచలన ట్వీట్**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పటివరకూ ముఖ్యమంత్రి ఎవరు అనే ఉత్కంఠకు తెర వీడలేదు. బీజేపీ నుంచే సీఎం అభ్యర్థిని తీసుకురావాలని పార్టీ అధిష్ఠానం భావిస్తోంది. మరోవైపు బిహార్ ఫార్ములా ప్రకారం.. ఏక్‌నాథ్ షిండేను సీఎంగా కొనసాగించాలని శివసేన కోరుతోంది. ఇలా ఎటూ తేలని పరిస్థితి నెలకొన్న నేపథ్యం సీఎం ఏక్‌నాథ్ షిండే తాజాగా ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్ సంచలనంగా మారింది. దీంతో ఆయన సీఎం రేసు నుంచి వైదొలుగుతున్నట్లు ప్రచారం జోరుగా సాగుతోంది.

మంగళవారం తెల్లవారుజామున షిండే ఇలా పోస్ట్ చేశారు. '' ఎన్నికల్లో మహాయుతి గెలవడంతో మా ప్రభుత్వం మరోసారి రాష్ట్రంలో అధికారం చేపట్టబోతోంది. మహాకూటమిగా మేము ఎన్నికల్లో కలిసి పోటీ చేశాం. ఇప్పటికీ కూడా కలిసే ఉన్నాం.



నాపై ప్రేమతో కొన్ని సంఘాల వాళ్లు నన్ను కలిసేందుకు ముంబయికి వస్తామని అడుగుతున్నారు. వారు చూపిస్తున్న అభిమానికి కృతజ్ఞతలు. అయితే నాకు మద్దతుగా అలా ఎవరూ రావొద్దని వేడుకుంటున్నాను. శివసేన కార్యకర్తలు వర్ష నివాస్ (సీఎం అధికారిక నివాసం) వద్ద గానీ, మరెక్కడా కూడా గుమికూడదని కోరుతున్నాను. బలమైన, సుసంపన్న మహారాష్ట్ర కోసం.. మహా కూటమి బలంగా ఉంది. అలాగే కొనసాగుతుందంటూ'' షిండే రాసుకొచ్చారు. ఈ నేపథ్యంలో ఏక్‌నాథ్ షిండే ముఖ్యమంత్రి రేసు నుంచి వైదొలుగుతున్నారనే ప్రచారం సాగుతోంది. ఇదిలాఉండగా.. మహారాష్ట్ర 14వ అసెంబ్లీ పదవీకాలం మంగళవారంతో ముగియనుంది. అప్పటిలోగా కొత్త ప్రభుత్వం ఏర్పాటు కాకపోతే రాష్ట్రపతి పాలన విధించాల్సి వస్తుందన్న వార్తలు వైరల్ అయ్యాయి. అయితే వాటిని అధికారులు ఖండించారు. షిండే కాకపోతే ఇక బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ షిండే అయ్యే ఛాన్స్ ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే ఆయన ఢిల్లీకి వెళ్లడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అయితే తాను రాజకీయాల కోసం రాలేదని వివాహ వేడుకలో పాల్గొనేందుకు ఢిల్లీకి వచ్చానని ఫడ్నవీస్ స్పష్టం చేశారు.

# పాకిస్థాన్‌లో ఉద్రిక్తత.. కనిపిస్తే కాల్చివేత

పాకిస్థాన్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను జైలు నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ 'పాకిస్థాన్ తెహ్రీక్‌ఈఇన్సాఫ్' (పీటీఐ) కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసనలు చేస్తున్నారు. దేశం నుంచి నలుమూలలకు చెందిన పీటీఐ కార్యకర్తలు ఆందోళనలు చేస్తూ రాజధాని ఇస్లామాబాద్‌కు వస్తున్నారు. దీంతో అనేకచోట్ల హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయి. ఇమ్రాన్‌ఖాన్ ఆదేశాలతో తన పార్టీ నేతలు, కార్యకర్తలు షాబజ్ షరీఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 'డూ ఆర్ డై' నిరసనను చేసేందుకు రాజధానికి వెళ్తున్నారు.

పలువురు పీటీఐ నేతలు, కార్యకర్తలు ఇప్పటికే ఇస్లామాబాద్‌కు వచ్చేశారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ప్రస్తుతం ఇస్లామాబాద్‌ను రెడ్‌జోన్‌గా ప్రకటించింది. ఇక్కడ పాకిస్థాన్



సైన్యాన్ని కూడా భారీగా మోహరించింది. ఈ రెడ్‌జోన్ లోపల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాని నివాసం, పార్లమెంటు, రాయబార కార్యాలయం కూడా ఉన్నాయి. అయతే నిరసనాకారులపై కాల్పులు జరిపేందుకు పాక్ భద్రత బలగాలకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు కూడా వచ్చాయి.

ఇదిలాఉండగా.. ఇమ్రాన్‌ఖాన్ మద్దతుదారులు పెద్దఎత్తున ఇస్లామాబాద్‌లోకి రావడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు పాకిస్థాన్ తెహ్రీక్‌ఈఇన్సాఫ్ నేతలు.. ప్రస్తుతం అడియాలో జైలులో ఉన్న ఇమ్రాన్ ఖాన్‌ను కలుసుకున్నారు. గత ఏడాది నుంచి ఇమ్రాన్ ఖాన్ రావల్పిండిలోని అడియాలోని జైలులోనే ఉంటున్నారు. అతనిపై దాదాపు 200లకు పైగా కేసులు నమోదయ్యాయి. వాటిలో కొన్నింటిలో ఇమ్రాన్‌ఖాన్‌కు బెయిల్ రాగా.. మరికొన్నింటిలో ఆయన దోషిగా తేలాడు. మరికొన్ని కేసులపై ఇంకా విచారణ జరుగుతోంది.



# పట్టాభిషేకం చిచ్చు.. ఉదయ్‌పుర్ ప్యాలెస్‌లో 'మహారాజు'కు నో ఎంట్రీ..

రాజస్థాన్‌లో మహారాణా ప్రతాప్ వారసుల మధ్య ఆధిపత్య పోరు తీవ్ర స్థాయికి చేరుకుంది. కొత్తరాజు పట్టాభిషేకం ఆ రాజవంశంలో చిచ్చురేపింది. మేవార్ 77వ మహారాజుగా పట్టాభిషిక్తుడైన విశ్వరాజ్ సింగ్, ఆయన అనుచరులను ఉదయ్‌పుర్ కోటలోకి అడుగుపెట్టకుండా దాయాదులు అడ్డుపడ్డారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారితీసింది. ఈ ఘటన లో పలువురు గాయపడ్డారు. రాజపుత్ర వీరుడు, మేవార్ పాలకుడు మహారాణా ప్రతాప్ వారసులైన మహేంద్ర సింగ్ మేవార్, అరవింద్ సింగ్ మేవార్‌ల మధ్య చాలా కాలంగా విభేదాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే.


ఈక్రమంలో మేవార్ మహారాజు మహేంద్రసింగ్ ఇటీవల కన్నుమూశారు. ఆయన మరణించిన 12 రోజులు తర్వాత మేవార్ తదుపరి పాలకుడిగా ఆయన కుమారుడు, బీజేపీ ఎమ్మెల్యే విశ్వరాజ్ సింగ్‌కి సోమవారం పట్టాభిషేకం జరిగింది. చిత్తోర్‌గఢ్ కోటలో ఈ కార్యక్రమం ఎంతో అట్టహాసంగా జరిగింది. అనంతరం సంప్రదాయం ప్రకారం వారి కులదైవం ఏకలింగనాథ్ ఆలయం, ఉదయ్‌పుర్‌లోని సిటీ ప్యాలెస్‌ను కొత్త మహారాజు సందర్శించాల్సి ఉంది. కానీ, ఈ పట్టాభిషేకంపై ఆగ్రహంతో రగిలిపోతున్న ప్రస్తుత ఉదయ్‌పుర్ రాజ కుటుంబానికి చెందిన ట్రస్ట్ ఛైర్మన్, మేనేజింగ్ ట్రస్టీగా ఉన్న అరవింద్ సింగ్. కొత్త రాజుకు వ్యతిరేకంగా ఓ ప్రకటన ప్రకటించారు.

ప్యాలెస్, ఏకలింగనాథ్ ఆలయం ఈయన నియంత్రణలోనే ఉండటంతో.. మహారాజు విశ్వరాజ్ సింగ్‌ను కోటలోకి రానివ్వబోమంటూ ఆదేశాలు జారీ చేశారు.ఈ పరిణామాలతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందు జాగ్రత్త చర్యగా భారీ భద్రత ఏర్పాటుచేశారు. ఈక్రమంలోనే సోమవారం రాత్రి నూతన మహారాజు విశ్వరాజ్ సింగ్, తన మద్దతుదారులతో కలిసి కోట వద్దకు చేరుకున్నారు. కానీ, అరవింద్ సింగ్ కుమారుడు లక్ష్యరాజ్ సింగ్, ఆయన వర్గీయులు వీరిని లోనికి రాకుండా అడ్డుపడ్డారు. దీంతో విశ్వరాజ్ మద్దతుదారులు బారికేడ్లను దాటుకుని బలవంతంగా లోనికి వెళ్లేందుకు యత్నం చేశారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.రాళ్ల దాడికి ప్రయత్నించగా.. పలువురు గాయపడ్డారు. దీంతో పోలీసులు లాఠీఛార్జ్ చేసి వారిని చెదరగొట్టారు.ఇరు వర్గాల మధ్య ఘర్షణలతో మహారాజా విశ్వరాజ్ సింగ్ ఐదు గంటల పాటు ప్యాలెస్ బయటే నిలిచిపోయారు. ఈ వ్యవహారంలో కలెక్టర్ జోక్యం చేసుకోనున్నారు. గతేడాది రాజస్థాన్ ఎన్నికల్లో విశ్వరాజ్ రాజసమంద్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన భార్య మహిమ కుమారి కూడా రాజసమంద్ ఎంపీగా కొనసాగుతున్నారు.

ఈ ఘటనపై మహారాజా మాట్లాడుతూ.. ఇది చాలా దురదృష్టకరమని అన్నారు. 'నాకు మద్దతుగా నిలిచినందుకు అందరికీ కృతజ్ఞుడ్ని... ఒక వైపు ఆస్తులు ఉన్నాయి.. కానీ మనం ఆశీర్వాదాలు కోరుకునే సంప్రదాయాలు కూడా ఉన్నాయి. సమాజ నిబంధనలకు సంబంధించినంత వరకు ఇది తప్పు' అని ఆయన చెప్పారు.

# పవన్ లేకపోయినా..!

పవన్ కల్యాణ్ మళ్లీ సినిమాలు చేస్తానన్నారు. హరిహర వీరమల్లు సినిమాకు కాల్షీట్లు కూడా ఇచ్చారు. కానీ అంతలోనే రాజకీయాలతో బిజీ అవ్వడం వల్ల మళ్లీ సినిమాలు పక్కనపెట్టారు. అయితే పవన్ రాకపోయినా, ఆయన నటిస్తున్న సినిమా షూటింగ్స్ మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి. విజయవాడలో తాజాగా హరిహర వీరమల్లు షెడ్యూల్ పూర్తిచేశారు. కాకపోతే సెటప్ అలానే ఉంచారు. పవన్ మళ్లీ వస్తే వెంటనే షూటింగ్ స్టార్ట్ చేయడానికి అనువుగా ఏర్పాట్లు చేసి ఉంచారు. అటు ఓజీ మేకర్స్ కూడా పవన్ లేకపోయినా షూటింగ్ కొనసాగిస్తున్నారు. రీసెంట్ గా రామోజీ ఫిలింసిటీలో ఓ షెడ్యూల్ పూర్తిచేసిన యూనిట్, డిసెంబర్ ఫస్ట్ వీక్ లో బ్యాంకాక్ వెళ్తోంది. విలన్ గా నటిస్తున్న ఇమ్రాన్ హష్మిపై కొన్ని సన్నివేశాలు షూట్ చేయబోతున్నారు. పవన్ అందుబాటులోకి వస్తే వెంటనే షిఫ్ట్ అయ్యేలా హైదరాబాద్ లో ఓ సెటప్ అలానే ఉంచారు. ప్రస్తుతానికైతే పవన్ ఈ రెండు సినిమాలకూ కాల్షీట్లు ఇవ్వలేదు. తాజా సమాచారం ప్రకారం, ఆయన డిసెంబర్ రెండో వారం నుంచి తిరిగి సెట్స్ పైకి వస్తారు.



## అంతలోనే ఒళ్లు చేసింది



ఇది కచ్చితంగా బాడీ షేమింగ్ కాదు. హీరోయిన్ గా కెరీర్ కొనసాగించాలనుకుంటున్న టైమ్ లో ఓ హీరోయిన్ ఊహించని విధంగా బరువెక్కితే అందరి దృష్టి ఆమెపై పడుతోంది. అందులో భాగంగానే హీరోయిన్ మేఘా ఆకాష్ పై ఈ రకమైన చర్చకు తెరలేచింది. రీసెంట్ గా ఆమె పెళ్లి చేసుకుంది. పెళ్లి తర్వాత కూడా సినిమాలు కొనసాగిస్తానని ఆమె ప్రకటించింది. చెప్పినట్టుగానే వికటకవి అనే వెబ్ సిరీస్ ను స్ట్రీమింగ్ కు తీసుకొచ్చింది. ఆ సిరీస్ ప్రమోషన్ లో పాల్గొంది. ఆ వెబ్ సిరీస్ సక్సెస్ అయింది కూడా. దీంతో ఆమెకు మళ్లీ అవకాశాలొస్తాయని అంతా భావిస్తున్న టైమ్ లో మేఘా ఆకాష్ షేప్ అవుట్ అవ్వడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. మామూలుగానే ఆమె కాస్త బొద్దుగా ఉంటుంది. పెళ్లయిన కొద్దిరోజులకే ఆమె మరింత వెయిట్ పెరిగినట్టు కనిపిస్తోంది. వికటకవి ప్రమోషన్స్ లో చీరకట్టులో ఆమెను చూసిన జనం ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. ఆ ఫిజిక్ తో హీరోయిన్ రోల్స్ అంటే కాస్త కష్టమే అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మరి ఈ ఫీడ్ బ్యాక్ ఆమె వరకు వెళ్లిందో లేదో..!

## ఆషు రెడ్డి రెచ్చిపోతోంది



బిగ్ బాస్ ఫేమ్ ఆషు రెడ్డి సోషల్ మీడియాను అల్లాడిస్తోంది. గ్యాప్ ఇవ్వకుండా హాట్ ఫొటోస్ తో కుర్రాళ్ల గుండెల్ని రఫ్ఫాడిస్తోంది. తాజాగా బరువు తగ్గింది ఈ జూనియర్ సమంత. అప్పట్నుంచి వరుస ఫొటోషూట్స్ తో రెచ్చిపోతోంది. తాజాగా ఆమె పోస్ట్ చేసిన ఫొటోలు హీట్ ను పెంచుతున్నాయి. నీలి రంగు దుస్తులు ధరించిన ఆషు రెడ్డి.. కుర్రాళ్లకు ఎంత మోతాదులో అందం పంచాలో, అంతకంటే కాస్త ఎక్కువగానే అందాలు ఆరబోస్తోంది. ఆమె ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇంత అందగత్తకు అవకాశాలు ఎందుకు రావడం లేదనే చర్చ కూడా మొదలైంది. నిజమే.. అందంలో ఆషు రెడ్డిని వంక పెట్టడానికేం లేదు. ఈ ఫొటోలు చూస్తే ఆ విషయం ఇట్టే అర్థమౌతుంది. ఎటొచ్చి తెలుగమ్మాయి కావడం వల్ల ఆమెకు అవకాశాలు రావడం లేదేమో. "ఏదేమైనా ఆమె అందాలు ఇలా సోషల్ మీడియాకే పరిమితం కావడం ఏం బాగాలేదు. వెండితెరపై నిండుగా పరుచుకుంటే ఆ కిక్కే వేరప్పా" అంటున్నారు కుర్రకారు.

## మరోసారి వస్తోంది



హీరోయిన్ వేదిక నుంచి సినిమాలు తక్కువగా వస్తుంటాయి. అయితే వచ్చిన ప్రతిసారి ఆమె ఎట్రాక్ట్ చేస్తూనే ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ మరో మూవీ రెడీ చేసింది. దీని పేరు ఫియర్. టైటిల్ కు తగ్గట్టే ఇది పూర్తిస్థాయిలో హారర్ ఎలిమెంట్స్ తో తెరకెక్కిన సినిమా. దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై పెంచలయ్య, అభి నిర్మించిన ఈ సినిమాకు హరిత గోగినేని దర్శకురాలు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్ లో కనిపించనున్నాడు. "ఫియర్" సినిమా విడుదలకు ముందే వివిధ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్ లో 70 కి పైగా అవార్డ్స్ గెలుచుకోవడం విశేషం. తాజాగా ఫియర్ సినిమా రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేశారు మేకర్స్. డిసెంబర్ 14న ఈ చిత్రాన్ని గ్రాండ్ గా థియేటర్లలోకి తీసుకురాబోతున్నారు. ఇప్పటికే హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంలో రిలీజ్ చేసిన "ఫియర్" టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో జయప్రకాష్, పవిత్ర లోకేష్, అనీష్ కురువిల్ల, సయాజీ షిండే కీలక పాత్రలు పోషించారు. అనూప్ రూబెన్స్ సంగీతం అందించాడు.